# చక్రభ్రమణం

ఆది దంపతులు అనంతశక్తిని
  కాదనకుండా మెలిగారు,
ఏది దొరికితే అది భక్షిస్తూ
ఎట వీలైతే అట నిద్రిస్తూ
పుట్టినవారలు పుట్టంలేక
పూచీవినాగా తిరిగేరు!
చపల తన్వి మదిచాపల్యంతో
త్రపతో మొదలిడి రాసులురాసులు
కష్టనష్టముల నిండిన బ్రదుకుల
బండి వుండలట కదిలేయి,
బ్రదుకుబాట కది తొలిస్థాయి!
ప్రకృతి సిద్ధముగ బ్రదికిన వారికి
ప్రకతికి వ్యత్యాసమే లేదు,
ఆకుల పూవుల కొమ్మల రెమ్మల
ఆచ్ఛాదనతో తిరిగేరు!
నాగరకత కర్థం జనించని
నాడు మనిషికీ నాటి మృగముకు
అవినాభావం అమరింది.
అలనాడే పశువైన మానవుడి
తలలో పాలించిందొక మెఱుపూ,
హృదంయంలో వొక దీప కళికలా
కదిలిందొక వెలుగు!
నాడు మొదలుగా మానవ జీవిత
నాంతయాత్ర వొక మహచక్రమై
ఎన్నెన్నో మార్గాల నవి
భిన్నంగా పరుగెత్తింది!
ఆకుల మాటున మెలగినవాడే
తనలో దాగిన మేధాశక్తిని
తనలో గుండెల కరుణారక్తిని
అనవరత సాధనానుభూతులను
తనవశం చేసికొన్నాడు.
ఆ తపస్సులో తను వీక్షించిన
అనంత కాంతిః కిరణాలా!
ఆ గుండె కడలిలో వేచినట్టి
అలల కన్నీటి ముత్యాలా!
ఆదికవీశుని, వేదవ్యాసుని,
ఆత్మశక్తి విన్యాసాలా!
కాలరమణి కడుపారగన్న ర
త్నాల బిడ్డల మహాత్మ్యాలా!
వారి చూపు వెలుతురులో చాలా
దూరం నడిచెను మానవుడు,
పాముకుగూడ పాలుపోయు స్వ
భావం నేర్చెను మానవుడు,
చీమకాలితే దాని అస్తికల
చిటపట విన్నది యీలోకం!
రాతికి ప్రాణం, రప్పకు గానం
రంగు ఉలులతోపోసి నేర్పినది!

* * *

అది గతం, తిరిగిరాదు సరి
ఇది చక్రమణంకదా మరి,
మేధస్సూ హృదయం ప్రగతీ
మేఘాంచల వీధుల పరచే
రసవననిధితరగలు పొంగే
రాగాంబుదములు వృష్టించే
ఆ కాలం ప్రస్థావించెను,
ఇది కాల మహాభ్రమణంలో
తుది కింకొక బారెడె దూరం!
తపస్సునుండి తమస్సులోకి
తననుండి సైతాను కొంపకూ
నిర్మాణంనుండి నిర్మూలంకూ
నిఖరంగా వొక బారెడె మేర!
అపుడెపుడో ఆదికాలమున
ఆడ మగ ఆకులనే దాల్చిరి
కొంతవెనక తమగుంపు గుర్తులా
జంతుల బొమ్మలు మౌన దాలిచిరి;
అచ్చంగా యీనాటి మానవుడు
అదే మెట్టుపైకి దిగేడు
పూవుల ఆకుల జంతుల బొమ్మల
బుష్‌కోట్ చీరల సర్మశువూ
ప్రకృతిలోపుట్టి ప్రకృతిలోపెరిగి
ప్రకృతివెంపె పయనిస్తూంది!
ఆకులపువ్వుల పుట్టంవిడిచి
ఆకలంబులను నెత్తురుగుడిచీ
హాయిగ జంతువుగా బ్రదికే గతి
చేయి జూపినంతలో వుంది!

——అంగర వెంకట కృష్ణారావు